# పాల్కురికి సోమనాథుని యుగం -పరిశీలన.

జి దొలమ్మ.
తెలుగు ఉపన్యాసకురాలు.
ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల,
వనపర్తి.
Gantasandhya3466@gmail.com

తెలంగాణ రాష్ట్రంలో ఈ సాహితీ క్షేత్రంలో పుట్టిన సుకృత కవి పాల్కురికి సోమ నాథుడు తెలంగాణ సాహిత్యంలో శివకవి యుగానికి విశేష స్థానం ఉంది. శివకవి యుగంలో ప్రముఖమైన వ్యక్తి గా పాల్కురికి సోమనాథుడు ఉన్నాడు. పాల్కురికి సోమనాథుడు క్రీస్తు శతకం ( 1160-1240)సంస్కృతాంధ్ర, కర్ణాటక భాషలలో అనేక కృతులను వెల్లడించిన సాహితీ మూర్తి. పాల్కురికి సోమనాథుని తెలుగు కృతులను పద్య ప్రతులు, లఘు కృతులు, ద్విపద కావ్యం లు అని మూడు విధాలుగా విభజించవచ్చు.

1. పద్య కృతులు.
    1. అనుభవ సారం:

పాల్కురికి సోమనాథుడు అనుభవసారం మొదటి రచన. ఇందులో 243 పద్యంలో ఉన్నాయి. ఈ గ్రంథం శ్రీ తో ప్రారంభమై మంగళ మహా శ్రీ తో ముగుస్తుంది. ఇందులో 163 కంద పద్యాలు., మహా సగర , త్రి భంగి , మాలిని అను విశేష వృత్తములు ఉన్నాయి. త్రి భంగి చందస్సు అపురూపమైనది దీనిని సోమనాథుని తర్వాత ఎవరు వాడలేదు.

అనుపవసారంలో గురుభక్తి, మహిమ భక్తి స్వరూపం ,భక్తి లక్షణం, శివపూజ పద్ధతి వీరశైవధర్మం లు ప్రతి విమించబడ్డాయి. ఈ కృతిని పాల్కురికి సోమనాథుడు తన ప్రియ సుకునికి గోడగి త్రిపురారి కి అంకితం ఇచ్చాడు

2.. వృష దీప శతకం.

వృషదీప శతకం మకుట నియమం, సంఖ్య నియమం కలిగిన శతకములో ఇది మొట్టమొదటిది. దీనిలో 108 చంపకోత్పములతో రచించబడిన శతకమిది. "బసవ బసవ బసవ "వృష దీప అనుమకుటంతో ఉంటుంది. వృషదీప శతకంలో శివ పరమకు స్తోత్రములు, బసవేశ్వరుని చరిత్రను ఒక్కొక్క పద్యంలో 23 మంది భక్తుల చరిత్ర కలదు. భాష యందు

బావమందు, భక్తి రసమందును వృష దీప శతకం తర్వాత అనేక తెలుగుకావ్యములకు మార్గదర్శకమైనది.

చతుర్వేద సారం.

పాల్కురికి సోమనాథుడు వ్రాసిన చతుర్వేద సారమునకు "బసవలింగ శతకమని" నామంతరం కలదు. బసవలింగ అను మకుటంతో357. సీస పద్య ములతో చెప్పిన శతకం ఇది. వీరశైవం శృతి స్మృతి సమ్మతి అని నిరూపించుటకు తన చతుర్వేద పారంగత్యం, చాటుటకు సోమనాథుడు దీనిని రచించాడు. బసవ శబ్ద విచారము, బసవ నా మోచ్చర మ మహిమ శివాదిక్యం విభూతి రుద్రాక్ష లింగాధరన మహత్యము ఇత్యాది శైవమునకు సంబంధించిన ముఖ్య విషయాలు వివరించబడ్డాయి.

ద్విపద కావ్యములు:

బసవ పురాణం:

తెలుగు సాహిత్యంలో దేశీ పద్ధతిలో తొలిసారి వెలువడిన స్వతంత్ర పురాణం బసవపురాణం. ఏడు అశ్వాసం తో కలిగిన ద్విపద కావ్యం. సిపి బ్రౌన్ ప్రకారం 6288 ద్విపదలు ఉన్నాయి. మహాపురుషుడకు బసవన్న చరిత్రయే ఇందులో ప్రధాన ఇతివృత్తం. ఇందులో 75 మంది శివ భక్తుల కథలు అనుసరించ బడినవి. బసవ పురాణంపై జైనుల పురాణ ప్రభావం ఉందని డాక్టర్ జివి సుబ్రహ్మణ్యం గారు అభిప్రాయపడ్డారు. శైవ సంప్రదాయం లకు సం ధర్మం కంటే పై ధర్మము గొప్ప దని బసవ పురాణ రచన స్ఫూర్తినిస్తుంది. బసవ పురాణం సకల వేదార్థ సమ్మతమై విశిష్టమైనది. బసవ పురాణం నందు మల్లికార్జున పండితారాధ్యుని శివ తత్వసారము నుండి కూడా అనేక విషయాలను సోమనాథుడు గ్రహించాడు. బసవ పురాణంలో మహిమాన్వితుల కథలు, ముగ్ధ భక్తుల కథలు, వీరశైవ మత కథలు అను మూడు విధాలుగా విభజించారు. ఈ భక్తులలో బుద్ధ భక్తులు ,జంగములు, మొండివారు, మహాయోగులు, సిద్ధ పురుషులు మొదలైన ఎందరో ఉన్నారు. బసవ పురాణం కథలలో ముక్త సంగయ్య, బెజ్జమహాదేవి, గోడ గూర్చి, ఉడమూరు కన్నప్ప, సకలేష మది రాజయ్య, మడి వాలు మాచయ్య మొదలైన కథలు ఉన్నాయి.

సోమనాదుని రచన విధానం, భావంలో శ్రీ నాథుడు ,పోతన మొదలైన తెలుగు కవులకు అనుసరణీయమైనది. బసవ పురాణం ప్రప్రదమ వీరశైవ పురాణం. తెలుగులో వచ్చిన మొదటి స్వతంత్ర పురాణం. ఇది తొలి సాంఘిక కావ్యం.

బసవ పురాణంలోని చందస్సు:

అచ్చమైన తెలుగు చందస్సున ద్విపదలో మొట్టమొదటిసారిగా కావ్య రచనకు పూనుకున్నాడు.

బసవ పురాణంలోని వస్తువు:

పాల్కురికి సోమనాథుడు సంస్కృత పురాణంలో నుండి గ్రహించక దేశీయ చరిత్రల నుండి గ్రహించాడు. ఈ గ్రంథం నందు బెజ్జమహాదేవి కథ, గోడ గూచి, సంగయ్య, ఉడుమూరు కన్నప్ప, మడివాలు మాచయ్య సామాన్యుల జీవిత గాధలను కావ్య వస్తువులుగా స్వీకరించాడు.

భాష:

శివ కవులు ప్రజా వ్యవహారంనకు, ఉచ్చరణకు సన్నిహితంగా ఉండే భాషా రూపంలోనే తమ కావ్యాలలో ఎంచుకున్నరు.

పండితారాధ్య చరిత్ర:

పండితారాధ్య చరిత్ర ద్విపదలో రచించిన ప్రౌఢ పురాణ కావ్యం. ఇది కూడా ఒక స్వతంత్ర గ్రంథం. పండితారాధ్య చరిత్ర, పాల్కురికి సోమనాథుని భక్త్యావేశం, మాతో ద్వేకం పరువల్లు సంఘమించిన ఫలితంగా వెలువడిన గ్రంథం. పండితారాధ్య చరిత్రను శ్రీనాథ కవి పద్య రూపంలో రచించాడు. పండితారాధ్య చరిత్రలో 11910 ద్విపదలు ఉన్నాయి. ఈ కావ్యంలో సంగీత నాట్య రసవాద వైద్యాధిశాస్త్ర పరిజ్ఞానం లోక అనుభవం ప్రదర్శింపబడింది. ఈ గ్రంథం తెలుగుజాతి తొలి విజ్ఞాన సర్వస్వముగ కీర్తించబడింది.

పాలకూరికి సోమనాథుడు చందస్సు, ఇతివృత్తం ,భాష అను మూడు కావ్యములు దేశియ మూలే . కనుక దేశీ కవిత పద్ధతిని చాలావరకు సార్ధకం చేసిన కవి పలుకురికి సోమనాథుడు అని చెప్పవచ్చు.

పాత్ర చిత్రీకరణం:

పాల్కురికి సోమనాదుని పాత్ర సృష్టి సర్వచనం అయినది. సోమనాథుడు చిత్రించిన పాత్రలు సామాజిక జీవనమునకు సన్నిహితమైనది. అతని పాత్రలు ముగ్ధమునకు, నిర్మలమైన నిచ్చల భక్తికి నిదర్శనం. పాత్రల ముక్తత్వమును ప్రదర్శించడంలో సోమనాథుడు ప్రజ్ఞావంతుడు.

బెజ్జ మహాదేవి కథలో "చులకన మరి తల్లి లేని సుతుడు" అనులోకోక్తి సోమనాథుడు శివునికి అనుసరింప చేశాడు. నిజంగా శివుని తల్లి ఉన్నచో ఇంత దుర్భర దశ కలిగి ఉండేది కాదు అనే విధంగా సోమనాథుడు చిత్రించారు. శివునికి కూడా తల్లి ఉన్నచో బాగుండు అని పాఠకులు తెల్లడిల్లే విధంగా వర్ణించాడు. తాను తెచ్చిన పాలు శివుడు ఆరగించలేదని శివ భక్తురాలు అగు గోడగుచి భయంతో ఉంది. సోమనాథుడు గోడ గూచి ముగ్ధత్వము, భావములను మనోహరంగా వర్ణించాడు. పాత్ర సృష్టి చేయడంలో సోమనాదుని మించిన మరొక తెలుగు కవి లేరు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

పాల్కురికి సోమనాథుని కాలంలోని ఇతర కవులు:

మల్లికార్జున పండితుడు:

ఇతడు పాండిత్యా రాజునిగా పేరు ప్రసిద్ధుడు. మహా పండితుడు బసవన్నకు సమకాలికుడు. బసవ పురాణ కర్తయ్యకు పలుకుర్తి సోమనాథుడు ఇతని చరిత్రను రచించాడు. ఇతడు గోదావరి మండలంలోని ద్రాక్షారామ క్షేత్ర నివాసి, ఇతడు ఆరాధ్య బ్రాహ్మణుడు, ఇతని గురువు కోటిపల్లి ఆరాధ్య దేవుడు.

పండితారాధ్యుడు సంస్కృతాంధ్ర ,కర్ణాటక భాషలో ఉదండ పండితుడు. ఇతని శివకవి. ఈ కవికి కవి మల్లుడని పేరు ఉంది. ఇతడు తెలుగులో ప్రధాన రచన "శివ తత్వసారం" శివ తత్వ సారం వీరశైవ మత గ్రంథములలో ప్రమాణికమైనది. ఇందులో 489 కంద పద్యాలు ఉన్నాయి.

శివ తత్వసారంలో శివుని లీలలు శివ భక్తుల మహత్వ చర్యలు, శివదీక్ష, పశుపతి శైవ సిద్ధాంతంలో ,శివ దీక్షను పాటించవలసిన ఆచార వ్యవహారంలో ఉన్నాయి.

తెలుగులో శివతత్వసారమును శతకవిత్వమునకు ఉదాహరణగా పేర్కొంటారు. దీనిలో సంఖ్య ,మకుట నియమం అనుసరించలేదు. పండితారాధ్యుడు సంస్కృతంలో రుద్రమహిమ ,పంచ గద్యాలు, అమరేశ్వర అష్టకం, లింగోద్ బావ గద్యంలో రచించాడు. కన్నడంలో బసవ గీతం, ప్రభులింగ సూత్రంలను రచించాడు.

పండితారాధ్యుడు శ్రీగిరి మల్లికార్జున శతకమును రచించాడు. ఇది ఒక పర్వత వర్ణన ఉన్న ఒకకృతి. ఇతడు పద కవిత యందు కూడా ప్రావీణ్యం కలవాడు.

2. చక్రపాణి రంగన:

   ఇతడు మొదట వైష్ణవ భక్తుడు తరువాత అభిమానంతో శైవమును స్వీకరించాడు. చక్రపాణి రంగన అనేక గ్రంథంలో రచించాడు. అవి నయనా రగడ, నమశ్శివాయ రగడ, అతని లఘుకృతులలో ముఖ్యమైనవి. సైనారగడకు మరొక పేరు "శివ భక్తి దీపిక"శివ భక్తి దీపికలో 342 పాదములు గల కృతి. చక్రపాణి రంగన శ్రీశైల మల్లికార్జున పేరా ఎనిమిది వేల పద్యములు గల గ్రంధం, 1000 పాదములు గల ఒక దండకం, 4 లయ గ్రాహకములను, ఒక వృత్త శతకమును, 7 రగడలను 36 ఉభయ శతకములను రచించాడు.

   కొలని గణపతి దేవుడు తన శివయోగసారంలో చక్రపాణి రంగన సుతి ఉంది.

3. ప్రతాపరుద్రుడు:

   కాకతీయ మొదటి ప్రతాపరుద్రుడు ( 1140-1196) సంస్కృతంలో నీతి సారం అను రాజనీతి గ్రంథమును రచించారు. మొదటి ప్రతాపరుద్రుడనే రుద్ర దేవుడు అంటారు. నీతి సారమును తెలుగులో నీతి శాస్త్ర ముక్తావలపేరా రచించారు.

4. మారన,:

మారన తిక్కన సోమయాజుకి శిష్యుడు. క్రీస్తు శతకం 13 శతాబ్దానికి చెందిన కవి. ఇతని రచన మార్కండేయ పురాణం. మార్కండేయ పురాణం ప్రథమాంధ్ర మహాపురాణం. తిక్కన్న సోమయాజి వలన తనకు కవిత శక్తి సంపాదించినట్లు మార్కండేయ పురాణం అస్వాగత గద్యాలలో చెప్పుకున్నాడు. ఈ పురాణంలో కాకతీయ చక్రవర్తి రెండవ ప్రతాప రుద్ర దేవునికి క్రీస్తు శతకం (1295-1323) సేనాపతియగు నాగయ్య గన్ననికి అంకితం ఇచ్చాడు.

అష్టాదశ పురాణంలో మార్కండేయ పురాణం ఏడవది. భారతంలోని సంపూర్ణంగా లేని కథలను మార్కండేయ పురాణం వివరించింది. మారనా హృదయంలో అపూర్వ కావ్యరచన కుతూహలం కలిగినది నూతన గత విస్తారమైనది.

మార్కండేయ పురాణంలో 8 అశ్వాసంలలో సుమారు 2547 గద్యపద్యంలో చెప్పబడ్డాయి. మార్కండేయ పురాణం లో సర్గ, ప్రతి సర్గ, మానవంతరం, వంశం, వంశాను చరిత్ర అను పురాణ చరిత్రలు చెప్పబడ్డాయి. వర్ణాశ్రమ ధర్మములు, శ్రద్ధా నియమంలో పురాతన వంశావళి మొదలైన వివరములు మార్కండేయ పురాణంలో చాలా ఎక్కువ.

ఈ పురాణం అనేక మనోహరమైన కథలకు పుట్టినిల్లు. హరిచంద్ర వృత్తాంతం, వరూధిని ప్రవరుల గాధ, మదలస వలయ విశ్వల కథ, బహుళేశ్వ చరిత్ర, మానిని రాజవర్ధనుల కథ, మరుతు వృత్తాంతము మొదలగు ఉపఖ్యానంలో మార్కండేయ పురాణం కలవు. ఇందులోనే వరూధిని ప్రవరుల గాదయే పెద్దన్న మాను చరిత్ర కథకు మూలమైనది. హరిచంద్ర ప్రాక్యానం గ్రహించి శంకర కవి , గౌరన మొదలైన కవులు ప్రత్యేకంగా హరిచంద్ర ప్రాక్యాణములను రచించారు.

నన్నయ కథా కథన శిల్పమును, తిక్కన్న రాస కళా శిల్పంలో సమన్వించుకొని పుట్టిన విశేష కావ్యం. ప్రధమాంధ్ర మహాపురాణం మార్కండేయ పురాణం.

5. కృష్ణమాచార్యులు:

కృష్ణమాచార్యులు క్రీస్తు శతకం 13 శతాబ్ది ఉత్తరార్ధమున జన్మించి 14వ శతాబ్దం పూర్వార్ధం వరకు జీవించాడు. తెలుగులో మొట్టమొదటి వచన కావ్యకర్త కృష్ణమాచార్యులు. ఈయన వచనములకు "సింహగిరి నరహరి వచనములను" పేరు ఈ వచనములకు సంకీర్తనములను, పదములని, తాల గ్రంధి చూర్ణములని పేర్లు కలవు.

కృష్ణమాచార్యులు ప్రతాపరుద్రుని క్రీస్తు శతకం (1254-1323) దర్శించినట్లు సిద్దేశ్వర చరిత్రలో చెప్పబడింది. అతడు తామ్ర పత్రికలు వేయించి తన వచనములను వాటిపై రాయించాడు. సంస్కృతంలో రామానుజుడు రచించిన శ్రీరంగ గద్య, వైకుంఠ గద్యలే రామాచారిని సింహగిరి నరహరి వచనములకు మార్గదర్శకమైన.

ఈ వచనములకు చందు నియమం లేదు పరిణామ నియమం కూడా లేదు. తెలుగులో శృతి వచనంలో రాయడంలో అగ్రగామి కృష్ణమాచార్యుడు.

తాళ్లపాక పెద్ద తిరుమలయ్య, తాళ్లపాక అన్నమాచార్యులు భాగవత కర్తయకు పోతన వంటి వారు కూడా కృష్ణమాచార్యుని రచనా పద్ధతి భావములను అనుకరించారు.

ఆధార గ్రంధాలు:

1. తెలుగు సాహిత్య సమీక్ష -ప్రధమ సంపుటం-డాక్టర్ జి నాగయ్య.